నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I | హైదరాబాద్, శుక్రవారం 30 మే 2025 | HYDERABAD

ఫిలింనగర్‌లోని పీజేఆర్ కాలనీలో రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

జోనల్ సైబర్ సెల్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ >II లో


మహమ్మద్ సర్దార్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

సర్దార్ అంతిమయాత్రలో పాల్గొన్న ప్రజలు

గూడు పోయి.. గుండె పగిలి..

బీఆర్ఎస్ నాయకుడి ఇంటిని కూల్చేయించిన బోరబండ కార్పొరేటర్.. మనస్తాపంతో భవనంపై నుంచి దూకి ఆత్మహత్య

పేదలకు ఏ కష్టమొచ్చినా అండగా నిలిచి సాయం చేసిన బీఆర్ఎస్ నాయకుడిపై కక్ష

రాజకీయంగా ఎదుగుదలకు అడ్డొస్తాడేమోనని కుట్రలు

వేలాదిగా తరలివచ్చిన జనం

కాంగ్రెస్ కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్, అతని భార్య హబీబా సుల్తానా, అనుచరులపై కేసు

బాబాఫసియుద్దీన్ గూండాగిరికి సర్దార్ బలయ్యాడు.. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బాబా ఆగడాలు బోలెడు!

>II లో

కాంగ్రెస్ పార్టీకి చెందిన బోరబండ కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ వేధింపులకు స్థానిక డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ సర్దార్ బలయ్యారు. అడిగినంత డబ్బులు ఇవ్వకపోవడంతో కక్షగట్టిన బాబా ఫసియుద్దీన్..ఇల్లు కూల్చేయించడంతో తీవ్రంగా మనస్తాపం చెందిన సర్దార్.. బలవన్మరణానికి పాల్పడ్డారు. మంచి మనిషిగా పేరు సంపాదించుకున్న ఆయన.. బాబా ఫసియుద్దీన్ దాదాగిరికి బలైపోయారని తెలుసుకున్న బోరబండ వాసులు కన్నీటి పర్యంతమయ్యారు.

వెంగళరావునగర్, మే 29 :

పేదలందరికీ తలలో నాలుకలా మెలిగేవాడతను. పేదలకు ఏ కష్టమొచ్చినా అండగా నిలబడి సాయమందించే మంచి మనిషిగా పేరుతెచ్చుకున్నాడు బీఆర్ఎస్ బోరబండ డివిజన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు మహమ్మద్ సర్దార్ (34). కర్ణాటక ఉమ్నాబాద్‌కు చెందిన సర్దార్ కుటుంబంతో బోరబండ ఎస్ఆర్‌టీనగర్‌లో స్థిరపడ్డారు. ఇదే ప్రాంతంలో మెడికల్ షాపును నిర్వహించుకుంటూ.. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు. వంద గజాల స్థలంలో జీ ప్లస్ వన్ ఇంటిలో నివాసం ఉండేవారు. సర్దార్ చేసే మంచిపనులకు భార్య సమీనా తోడై నిలిచేది. ఈ దంపతులకు మూడేండ్ల వయసున్న కుమారుడు సఫాన్, ఏడాదిన్నర కుమార్తె షిఫా ఉన్నారు. అతని తల్లిదండ్రులు, తమ్ముడు కూడా ఆ ఇంట్లోనే ఉండేవారు. వచ్చే నవంబర్ నెలలో సర్దార్ తమ్ముడు మహ్మద్ ఇబ్రహీంకు వివాహం చేయాలని ఏర్పాట్లు చేసుకున్నారు. తమ్ముడికి పెళ్లయితే ఇల్లు సరిపోదని భావించి.. మరో రెండతస్తులు నిర్మాణం చేపట్టాడు సర్దార్. ఇంటి పనులు మొదలుపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ తనకు డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు దిగాడు. కష్టపడి సంపాదించి ..అప్పులు చేసి ఇల్లు కట్టుకున్నానని ఇవ్వలేనని సర్దార్ చెప్పినా వినిపించుకోకుండా కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ భయభ్రాంతులకు గురి చేసేవాడు. డబ్బులు ఇవ్వలేదన్న కక్షగట్టిన కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్, అతని భార్య హబీబా సుల్తానా, అనుచరులతో కలిసి ఏకంగా బాధితుడు సర్దార్ ఇంటికే వచ్చి కుటుంబసభ్యులందర్నీ బెదిరించాడు. తనకు డబ్బు ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని

సర్దార్ (ఫైల్)

మిగతా IVవ పేజీలో

ఫార్మా రైతులకు స్థలాలేవీ?

ఫ్యూచర్‌సిటీ నిర్మిస్తామనడం విడ్డూరం
మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధ్వజం

రంగారెడ్డి మే, 29 (నమస్తే తెలంగాణ): ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం రైతులకు ఇండ్ల స్థలాల పట్టాలిచ్చినా.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి స్థలాలు చూపించలేకపోతున్నదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యేలు మంచి రెడ్డి కిషన్ రెడ్డి జైపాల్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతల బృందం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిశారు. పట్టాలు పొందిన రైతులందరికీ ఇండ్ల స్థలాలు చూపించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గం 14 వేల ఎకరాలను సేకరించిందని, భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు ఒక గుంట చొప్పున ఇండ్ల స్థలాల పట్టాలిచ్చిందన్నారు. రైతుల కోసం సుమారు 600 ఎకరాలలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వెంచర్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ వెంచర్‌లో యాచారం మండలంలోని నాలుగు గ్రామాలకు చెందిన 979 మంది కందుకూరు మండలంలోని వివిధ గ్రామాల చెందిన 686 మంది రైతులకు ఇండ్ల స్థలాల కోసం పట్టాలిచ్చామన్నారు. పట్టాలు పొందిన రైతులకు స్థలాలు కేటాయించాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ వారికి స్థలాలు చూపించడం లేదన్నారు. ప్రస్తుతం కలెక్టర్ నారాయణరెడ్డి గత సంక్రాంతి నాటికి పట్టాలు పొందిన రైతులందరికీ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ ఫీజులను చెల్లించి స్థలాలు చూపుతామని హామీ ఇచ్చారని, ఇంతవరకు స్థలాలు చూపలేదన్నారు. గుర్రంగూడ గ్రామంలోని అనేకమంది పేదలు అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుని జీవిస్తున్నారని ఆ భూములను ప్రభుత్వం తీసుకోవాలని అనుకోవడం సమంజసం కాదన్నారు.

జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మంచి రెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్

సమావేశంలో చీరెలు, గాజులను ప్రదర్శిస్తున్న ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

లంబాడీలను మోసగించిన కాంగ్రెస్‌ను వదలం

ముఖ్యమంత్రి పదవి లంబాడీలకు ఇవ్వాలి

6న యాదగిరిగుట్టలో రేవంత్‌ను అడ్డుకొని తీరుతాం

8న చీరెలు, గాజులతో గాంధీభవన్ వద్ద నిరసన ధర్నా

లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు గణేశ్ నాయక్

ఖైరతాబాద్, మే 29 : లంబాడీల ఓట్లతో గద్దెనెక్కి ఆ జాతిని మోసగించిన కాంగ్రెస్‌ను వదిలేది లేదని లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు గణేశ్ నాయక్ హెచ్చరించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తుందని, కానీ ఇప్పటి వరకు లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోగా, వారిని పూర్తిగా విస్మరించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో 45 శాతం లంబాడీ, గిరిజనులే ఉన్నారని, వారి ఓట్లతోనే నేడు సీఎం సీటు మీద కుర్చున్నారని, కృతజ్ఞత లేకుండా ఆ తెగలను కించపరుస్తూ, కనీసం ప్రభుత్వంలో ఏ ఒక్క నామినేట్ పదవి కూడా ఇవ్వకుండా అవమానపరుస్తున్నారన్నారు. పదవులన్నింటినీ రేవంత్ రెడ్డి సామాజికవర్గానికే కట్టబెడుతున్నారని, కాంగ్రెస్ మేనిఫెస్టోకు విరుద్ధంగా పోవడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలందరినీ మోసగించారన్నారు. ఏఐసీసీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రేవంత్ రెడ్డిని సీఎం కుర్చి నుంచి దింపాలని డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీలందరూ నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపడుతారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి లంబాడీలకు ఇస్తే అన్ని వర్గాలకు న్యాయం చేస్తామన్నారు. త్వరలో జరుగబోయే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుంటే గ్రామాలు, తండాల్లో కాంగ్రెస్ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులను అడుగు పెట్టనివ్వబోమన్నారు. 24 గంటల్లో ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని, లేని పక్షంలో 6న యాదగిరిగుట్టకు వస్తున్న రేవంత్ రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను మోసగించడాన్ని నిరసిస్తూ 8న గాంధీభవన్ వద్ద లంబాడీ హక్కుల పోరాట సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో చీరెలు, గాజులతో లక్షలాది మంది గిరిజనులతో నిరసన ధర్నా చేపడుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గిరిజన విద్యార్థి సంఘం జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు వెంకట్ బంజారా, ఎల్‌హెచ్‌పీఎస్ మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ పున్ని బాయి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనితా బాయి, ఉపాధ్యక్షురాలు దేవిబాయి, వసంతబాయి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే రెండ్రోజులు మోస్తరు వర్షం

సిటీబ్యూరో, మే 29 (నమస్తే తెలంగాణ): రుతుపవనాల ప్రభావంతో గ్రేటర్‌లో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురుస్తున్నాయి. గురువారం రాత్రి 9గంటల వరకు అత్యధికంగా నగరలోని కాప్రాలో 3.75సెం.మీలు,మల్లాపూర్‌లో 3.73 సెం.మీలు, నేరెడ్‌మెట్‌లో 3.38 సెం.మీలు, ఉప్పల్ రాజీవ్ నగర్‌లో 2.95 సెం.మీలు, మౌలాలిలో 2.63 సెం.మీలు, ఉస్మానియా యూనివర్సిటీలో 2.15 సెం.మీలు, మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లో 1.98 సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. రుతుపవనాలు మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో రాగల రెండు రోజులు గ్రేటర్‌లోని పలు చోట్ల ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 31.0, కనిష్ఠం 23.8 డిగ్రీలు, గాలిలో తేమ 70 శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

కోట్ల విలువైన భూమికి ఎసరు

ఫోర్జరీ సంతకాలతో తప్పుడు ప్రొసీడింగ్స్

చెరువు భూములు ఆక్రమించుకున్నందుకు కుట్ర

పోలీసులకు కలెక్టర్ ఫిర్యాదు

నిందితుడిపై కేసు నమోదు

మణికొండ, మే 29 : నగర శివారు ప్రాంతంలోని గండిపేట మండలంలో తప్పుడు డాక్యుమెంట్లతో దాదాపు రూ రెండు వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేసేందుకు ఓ ఘరానా మోసగాడు యత్నించాడు. గండిపేట మండలం నేక్నాపూర్ గ్రామ సర్వేనెంబర్ 44 లో చెరువు, 20 లో ఎఫ్‌టీఎల్ ఉన్నట్లు కొద్ది రోజుల కిందట అధికారులు గుర్తించారు. టోలిచౌకి ప్రాంతానికి చెందిన ఇబ్రహీం అనే వ్యక్తి 50 ఏళ్ల కిందట తాము 30 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు తప్పుడు ఫోర్జరీ పత్రాలను సృష్టించాడు. ఈ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు అప్పటి రంగారెడ్డి జిల్లా పూర్వ కలెక్టర్ భారతి హోళీ కేరి సంతకాలను ఫోర్జరీ చేసి ఉత్తర్వులు రూపొందించారు. గండిపేట మండలం తహసీల్దార్‌గా వేణుగోపాల్ అనే వ్యక్తి పేర్లను సృష్టించి ప్రొసీడింగ్స్ ని సిద్ధం చేశారు. వీటి ఆధారంగా ధరణి పోర్టల్ లో తమ పేర్లను చేర్చాలంటూ మూడు నెలల కిందట రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ వాటిని తిరస్కరించారు. ఇబ్రహీం అనే వ్యక్తి తప్పుడు ఫోర్జరీ పత్రాలతో ప్రభుత్వ స్థలాన్ని కాజేయాలని కుట్రతో న్యాయస్థానాన్ని సైతం తప్పుడు తవ పట్టించి ప్రయత్నిస్తున్నాడని తక్షణమే విచారణ చేపట్టి అతనిపై కేసు నమోదు చేయాలని మూడు నెలల కిందట నార్సింగి పోలీసులను కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ఇబ్రహీం చెరువును చెరపట్టేందుకే అక్రమ దారులు ఫోర్జరీ పత్రాలను సృష్టించారని పోలీసులు గుర్తించారు.



30 ఎకరాలు వశం చేసుకునేందుకు..

ఇబ్రహీం దాదాపు రెండు వేల కోట్ల విలువైన భూమిని కబ్జా చేసేందుకు యత్నించి.. ఇబ్రహీం అప్పటి పూర్వ కలెక్టర్ భారతి హోలీ కేరి సంతకాలతో న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసి 30 ఎకరాలను తమ వశం చేసుకునేందుకు కుట్రలు చేసినట్లు తేల్చారు. అప్పటి పూర్వ కలెక్టర్ హోళీ కేరి ఇచ్చిన ప్రొసిడింగ్స్‌ను అధికారులు పూర్తిస్థాయిలో విచారించగా ఎక్కడ ప్రొసిడింగ్స్ ఇచ్చినట్లు నిర్ధారణ కాలేదు. ఇబ్రహీం చెరువు భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేందుకు తహసీల్దార్‌గా వేణుగోపాల్ ఇచ్చినట్లు తప్పుడు ఫోర్జరీ పత్రాలను సృష్టించినట్లుగా పోలీసులు తేల్చారు. 2024 లో తహసీల్దార్ వేణుగోపాల్ రిజిస్ట్రేషన్ చేసినట్లు తప్పుడు ఫోర్జరీ పత్రాలను చూపించారు. ఇవన్నీ పోలీసుల విచారణలో తేలడంతో నిందితుడు ఇబ్రహీం పై చట్టపరమైన కేసులో నమోదు చేసి జైలుకు పంపుతామని నార్సింగి పోలీసులు తెలిపారు.

4374 ఎకరాలను | గాలికొదిలేసిన హెచ్ఎండీఏ

మియాపూర్ ఘటనతోనూ కండ్లు తెరవని ఎస్టేట్ విభాగం

విలువైన భూముల పరిరక్షణలో నిర్లక్ష్యం

సిటీబ్యూరో, మే 29 (నమస్తే తెలంగాణ) : 11 జిల్లాలు.. వందలాది గ్రామాల పరిధిలో వేలాది ఎకరాలను కలిగి ఉన్న హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ... విలువైన ఆస్తుల విషయంలో నిర్లక్ష్యం చేస్తోంది. 2017లో విడుదల చేసిన ఓ నివేదిక ప్రకారం హెచ్ఎండీఏకు మొత్తం 8260 ఎకరాల కేటాయింపులు జరిగాయి. ఇందులో 3886 ఎకరాల పైగా భూములను ఇతర లే అవుట్లు, పార్కులు, ఇతర అవసరాలకు వినియోగంలోకి తీసుకువచ్చారు. కానీ మిగిలి ఉన్న 4374 ఎకరాల భూములను గాలికొదిలేసింది. హెచ్ఎండీఏ ఆస్తులను పర్యవేక్షించే ఎస్టేట్ విభాగం నిర్లక్ష్యం.. విలువైన భూములపై కబ్జాకోరుల కంటిలో పడుతున్నాయి. ఇలా మియాపూర్ పరిధిలో ఉన్న దాదాపు 500 ఎకరాలలో నిరుపేదల పేరున పాగా వేసేందుకు ప్రయత్నించి... చెలరేగిన వివాదం తర్వాత కూడా హెచ్ఎండీఏ కండ్లు తెరవడం లేదు. ఇక ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న జియో ఫెన్సింగ్, హద్దుల నిర్ధారణ, కంచెల ఏర్పాటు అంశాన్ని మరిచింది. దీంతో విలువైన భూములన్నీ కూడా కబ్జాదారుల చెరలో పడుతున్నాయి. దాదాపు 11వేల చదరపు కిలోమీటర్ల మేర విస్తరించిన హెచ్ఎండీఏకు ఖాళీ జాగాలే ప్రధాన ఆస్తులు. కోర్ సిటీలో నిర్మాణాలు ఉన్నా.. వీటితో వచ్చే ఆదాయం నెలవారీ ఖర్చులకు కూడా సరిపోవు. ఇక హెచ్ఎండీఏ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు మంజూరైతే గానీ ఖజానాకు ఆదాయం చేరని పరిస్థితి ఉంటుంది. గడిచిన ఏడాదిన్నర కాలంగా హెచ్ఎండీఏ ఆర్థికంగా చితికిపోయింది. భారీ మొత్తంలో వచ్చే నిర్మాణ

మిగతా IVవ పేజీలో

గాంధీనగర్‌లో జలమయమైన రహదారి